ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష

రాయదుర్గం: పాలిసెట్–2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం శేరిలింగంపల్లి పరిధిలో 5 పరీక్షా కేంద్రాలలో ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 192 మంది విద్యార్థులకు గాను 162 పరీక్ష వ్రాశారు. అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ మణికొండలో 288 మందికి 259 మంది, జెడ్పీహెచ్ఎస్ నార్సింగిలో 240 మందికి 214 మంది, జెడ్పీహెచ్ఎస్ గచ్చిబౌలిలో 288 మందికి 251 మంది, రాయదుర్గంలోని జీఐఎల్‌టీలో 125లో 109 మంది పరీక్షలు రాశారు. మొత్తం అయిదు పరీక్షా కేంద్రాలలో 1133 మందికి గాను 995 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎక్బాల్‌హుస్సేన్ వివరించారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో .. టమాట 15, పచ్చిమిర్చి 50 , బెండ 40, కాకర 60, దొండ 40, దోస 40, ఆలు 30, చామ 60, కీర 40, బీర 60, వంకాయ 30, గోకర 60, బీన్స్ 150, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 15, క్యారెట్ 40, చిక్కుడు 100, ఉల్లి 25(కేజీ), ములక్కాయలు (2) 10 , క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 70, వెల్లుల్లి 150.

దైవచింతన అవసరం

పటాన్‌చెరు టౌన్: దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ దంపతులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ ఈయో శశిధర్, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

రాయదుర్గం: జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కాడే హేమంత్‌ను దివ్యాంగుల సంఘం శేరిలింగంపల్లి ప్రతినిధులు మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో దివ్యాంగుల సమస్యలను ఆయనకు వివరించారు. అర్హులైన వారందరికీ న్యాయం జరిగేలా చేయాలని కోరారు. అనంతరం దివ్యాంగుల చట్టం 2016 పుస్తకాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షుడు అశోక్‌కుమార్ ముదిరాజ్, నాయకులు వెంకటేష్, రాము పాల్గొన్నారు.

10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్

శేరిలింగంపల్లిలో స్లాట్ బుకింగ్ అమలు



శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- రెండు రోజుల్లో 53 స్లాట్స్
- అదే రోజు స్కానింగ్, డాక్యుమెంట్ అందజేత
- స్లాట్ రీషెడ్యూల్ కూడా చేసుకోవచ్చు

గచ్చిబౌలి: ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానంతో ఎదురుచూపులకు చెక్ పెట్టినట్లయ్యింది. స్థిరాస్తి రిజిస్ట్రేషన్ అంటేనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గంటల తరబడి వేచి ఉండాల్సి పరిస్థితి అని అందరికీ తెలిసిందే. స్లాట్ బుక్ చేసుకుంటే నిర్ణీత సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. శేరిలింగంపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానంను సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. మొదటిరోజు 29 డాక్యుమెంట్లు స్లాట్ బుకింగ్ చేసుకోగా 28 మంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. మరో రెండు డాక్యుమెంట్లు వాక్ ఇన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మంగళవారం 22 మంది స్లాట్ బుక్ చేసుకోగా 19 మంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తైంది. రెండు రోజుల్లో 53 స్లాట్ బుకింగ్స్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే స్కాన్ చేసి డాక్యుమెంట్లు అందజేస్తున్నారు. రిజిస్ట్రేషన్ల రద్దీని బట్టి రోజు వారీ స్లాట్స్ పెంచే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

ప్రతి రోజు 48 స్లాట్ బుకింగ్స్

రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారు ప్రతి రోజు 48 స్లాట్స్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. వాటిని ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేస్తారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు వాకిన్ పద్ధతిలో మరో ఐదు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలుంది. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి తెలంగాణ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో యూజర్ మాడ్యూల్ గైడ్ చేస్తుంది. స్లాట్ బుక్ చేసుకునే సమయంలో స్టాంప్ డ్యూటీతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజ్, యూజర్ ఛార్జెస్ తదితర ఫీజులు ఆటోమెటిక్‌గా జనరేట్ అవుతాయి. ఫీజు చెల్లించిన వెంటనే ఎంపిక చేసుకున్న సమయానికి స్లాట్ బుక్ అవుతుంది.

నిర్ణీత సమయానికి వస్తే చాలు



స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు ఏదైనా కారణం చేత నిర్ణీత సమయానికి రాకుంటే స్లాట్‌ను రీ షెడ్యూల్ చేసుకునేందుకు వీలుంది. గేటెడ్ కమ్యూనిటీలోని గ్రూప్ రిజిస్ట్రేషన్లను ఒకే స్లాట్ కింద బుక్ చేసుకునే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్ల కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. స్లాట్ బుకింగ్ విధానంతో నిర్ణీత సమయానికి వస్తే సరిపోతుంది.

– జి.అన్వేషిత, సబ్ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి

సిద్ధిఖీనగర్ అభివృద్ధికి సహకారమందిస్తా



ఎమ్మెల్యే గాంధీని సన్మానించిన సిద్ధిఖీనగర్‌వాసులు

గచ్చిబౌలి: సిద్ధిఖీనగర్ కాలనీ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. కొండాపూర్ డివిజన్‌లోని సిద్ధిఖీ నగర్‌కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం గాంధీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలో వసతుల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

'మనూ'లో ప్రవేశ ఆధారిత కోర్సులకు చివరి తేదీ మే 19

రాయదుర్గం: మనూలో పీహెచ్‌డీ, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగించారు. మే 19 ఆఖరుగా నిర్ణయించారు. ప్రవేశ పరీక్షలను జూన్ 12,13,14 తేదీలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉర్దూ, అరబిక్, ఇంగ్లిష్, హిందీ, పర్షియన్, అనువాద అధ్యయనాలు, మహిళా అధ్యయనాలు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్‌సైన్స్, సోషల్ వర్క్, ఇస్లామిక్ స్టడీస్, హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, డెక్కన్ స్టడీస్, ఎడ్యుకేషన్, జర్నలిజమ్అండ్ మాస్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, కామర్స్, మ్యాథ మెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, అలైడ్ హెల్త్ సైన్సెస్, కంప్యూటర్‌సైన్స్, ఉర్దూ కల్చర్ స్టడీస్, కంపారిటివ్ లిటరేచర్, లా , సోషల్ ఇంక్లూజన్ పాలసీ, మదర్సాలో భాషా బోధనలో పీహెచ్‌డీ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నామని 'మనూ' అడ్మిషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం వనజ తెలిపారు. మరిన్ని వివరాలకు 040–23006612 ఎక్స్‌టెన్షన్ 1801లో సంప్రదించాలి. ఈ ప్రాస్పెక్టస్, ఆన్‌లైన్ దరఖాస్తు ఫారంలు www.manuu.edu.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

అక్రమ నిర్మాణం కూల్చివేత



మియాపూర్: మియాపూర్‌లోని బీకే ఎన్‌క్లేవ్ కాలనీ పార్కు స్థలంలో అక్రమంగా నిర్మించిన షెడ్డును చందానగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. కాలనీవాసుల ఫిర్యాదు మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి పర్యవేక్షణలో సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ రాజేందర్‌లు పోలీసు బందోబస్తు మధ్య షెడ్డును నేలమట్టం చేశారు. తిరిగి నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బస్తీ, కాలనీల అభివృద్ధికి కృషి



నానక్‌రాంగూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, ఏఈ రషీద్

రాయదుర్గం: ప్రతి బస్తీ, కాలనీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలో రూ.68 లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని కాలనీలు, బస్తీలలోని అంతర్గత రోడ్లన్నింటినీ సీసీరోడ్లుగా మారుస్తున్నామన్నారు. అనంతరం ఆయన స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ రషీద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శివాసింగ్, నాయకులు కైలాష్‌సింగ్, బీరేంద రసింగ్, నిరంజన్‌గౌడ్, ప్రవీణ్, సతీష్, సుమన్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను ఆయన కార్యాలయంలో మంగళవారం రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్‌లో జరిగే బస్తీదర్శన్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



కేపీహెచ్‌బీకాలనీ: తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంజీరా నీరు తక్కువ ప్రెజర్‌తో సరఫరా అవుతుందని, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా మ్యాన్‌హోల్స్ వల్ల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్‌గౌడ్, ప్రతాప్, హరిబాబు, అల్లం వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

బల్దియా కమిషనర్‌కి విన్నవించిన ఎమ్మెల్యే



జీహెచ్ఎంసీ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రామచంద్రాపురం, భారతీనగర్, పటాన్‌చెరు డివిజన్‌ల పరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్ లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్‌తో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. మూడు డివిజన్‌ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల సమస్యపై ఆయనకు వివరించారు. ప్రధానంగా నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కుల ఏర్పాటు, వీధి దీపాలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ కర్ణన్ త్వరలోనే నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.